# *Bhimalapuram.co.in*
# ఆకస్మిక లైనక్స్ - లైవె సీడి

## 1 ఇతర రూపములు

ఆంగ్లము తెలుగు

## 2 ఆకస్మిక లైనక్స్ - లైవె సీడి

ఏ కారణముచేతనైన లైనుక్స్ శాశ్వతముగ వ్యవస్త (*operating system*) లో అమర్చుకొనలేనప్పుడు- లేక అత్యవసరముగ కార్యక్రమములకు అవసరమైనప్పుడు - తాత్కాలిక రూపమున లైనుక్స్ ను వాడుకొన వచ్చును. కార్యాలయములోని అన్ని పనులకు (all office work), చిత్ర/చలనచిత్ర (*graphics − videos*), గాత్ర/సంగీతము (*audio files*), అంతర్జాలము (*internet*) వంటి అన్ని పనులను - ఈ తాత్కాలిక రూపముననుండు లైనుక్స్ - ఫ్రీబీఎస్డీలో చేసుకొన వచ్చును.

ఈ తాత్కాలిక వ్యవస్థ సీడి/డీవీడి/యూఎస్బి/పెన్డ్రైవ్, *external hard disk*లన యుండి - *operating system − harddisk*కు సంబంధము లేకుండ *RAM*లో వ్యవహరించును. ఉన్న *Operating system*, *hard Disk*లకు అతీతముగ వుండుట వలన - అందున్న అత్యవసరమైన విషయములు (*critical data*), కార్యాలయ సంబంధిత విషయములు *official information*లకు ఎటువంటి హాని లేక ప్రభావము కలుకదు. ప్రత్యేకముగ అంతర్జాల సంబందిత పనులకు ఈ మాయావి వంటి పద్ధతి చాల తగినది. ఇతరుల ఆక్రమణ (attack from virus,malware) నుండి సురక్షితమైనది.

ఇంటికి వచ్చిన అతిథి వలె సంచరించి , కార్యక్రమములు ముగిసిన తరువాత వ్యవస్తను నిలిపగానే అదృశ్యమై తాత్కాలిక ముగ జీవించు ఆకస్మిక పరికరమే లైవ్సీడీ. చేసిన కార్య క్రమములను కావలసిన విదముగ సీడి, డీవీడి, పెన్డ్రైవ్, *external hard drive*లలో బదిల పరచుకొన గలము. ప్రత్యేక పనులకు తగిన లైవ్సీడీలు అందు బాట్లో యున్నవి.

వీటి పరిమాణము (*size*) చిన్నగ వుండుట వలన చాల వేగముగ కార్యక్రమములు జరుగును. ఇవి 100ఎంబీ నుండి కొన్ని జీబిల వరకు యున్నవి. వున్న పనికి తగిన లైవ్సీడీ ఎన్నుకొన గలము.

డాంస్మాల్లైనక్స్ (*DamnSmallLinux*), పప్పి లైనక్స్, స్లాక్స్ వంటి చిన్న లైవ్సీడీలు ప్రసిద్ధమైనవి. మన ఇష్టానుసారము ఎన్నిక చేసికొన గలము. వీటిలో పప్పి లైనుక్స్ చాల విశిష్టత గలిగినది. అవసరమైన అన్నిరకముల పనిముట్లు గలది. అవసరమైనచో తెలుగు (లేక ఇతరభాషల) ఖతులు (*fonts*) అమర్చుకొని, ఆ యా భాషలలో పనులు చేసికొన వచ్చును. స్లాక్స్ లో మరొక విశిష్టత వున్నది - కావలసిన పనిముట్లు (*extra packages*) అతి సులువుక చేర్చుకొన గలరు. లింప్ సంగీత/చిత్ర/చలన చిత్రములకు తగినది.

ఈ లైవ్సీడీలను (తాత్కాలికముగ) ప్రారంభించిన తరువాత సీడి/డీవీడిలను తీసి వేసి - కావలసిన ఇతరసీడి/డీవీడిలతో పని కొన సాగింప వచ్చును.

## 3 ప్రసిద్ధమైన లైవ్సీడీలు

*PuppyLinux − OlderVersion4.1retro − series PuppyLinux − NewVersion5.2series DamnSmallLinux LiMP Slax*

## 4 వెనక్కి

ప్రవేశము ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు